తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

సోమవారం | మార్చి | 26 | 2024



# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం





**ఓర్వకల్లు, మార్చి 24 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా ఎస్పి జి.కృష్ణ కాంత్ ఉత్తర్వుల మేరకు కర్నూలు డీఎస్పీ కె.విజయ శేఖర్ ఆధ్వర్యంలో కర్నూలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, సర్కిల్ పరిధి లోని ఎస్ఐ ఓర్వకల్లు మరియు ఓర్వకల్ పోలీస్ సిబ్బంది తో కలిసి గుమ్మితమ్ తండా గ్రామం లో నాటు సారాయి తయారీ పై దాడులు నిర్వహించి 2000 లీటర్ల సారాయి ఊటను, 50 లీటర్ల నాటు సారాయిని ధ్వంసం చేసి, గుమ్మితమ్ తండా ప్రజలకు నాటు సారాయి తయారు చేయకూడదు అని వారిని చైతన్య పరచడము అయినది. ఎవరైనా మండలంలో నాటు సారా, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుని జైలుకు పంపుతామని హెచ్చరించడం అయినది.

## ఎంపీ అభ్యర్థి ఎంపికపై కురువ కులస్తుల సంబరాలు



**ఓర్వకల్లు, మార్చి 24 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా టిడిపి తరపున కురువ కులస్తుడైన బస్తిపాటి నాగరాజును పార్టీ అధిష్టానం ప్రకటించడంపై ఓర్వకల్లు మండల కురువ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో కురువ సంఘం మండలాధ్యక్షుడు జీకే.అల్లబాబు, కాల్వబుగ్గ దేవస్థానం మాజీ చైర్మన్ జీకే.సుధాకర్ ఆధ్వర్యంలో కురువ సంఘం నాయకులు, టిడిపి శ్రేణులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచలింగాల గ్రామానికి చెందిన టిడిపి బీసీ సాధికార రాష్ట్ర సమితి సభ్యుడు, ఎంపీటీసీ బస్తిపాటి నాగరాజుకు కర్నూలు ఎంపీ టికెట్ కేటాయించడం బీసీ సామాజిక వర్గాల వారిని టిడిపి ప్రోత్సహిస్తుందనడానికి నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు రామచంద్రుడు, సంఘం సభ్యులు రామ గోవిందు, జయన్న, చంద్ర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం టౌన్‌లో టీడీపీలోకి 100 కుటుంబాలు చేరికలు

- బలిజ పేట, బెస్త కాలనీ చెందిన కుటుంబాలు టిడిపిలో చేరిక





**రుద్రవరం, మార్చి 24 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలం కేంద్రంలోని బలిజిపేటకు చెందిన ఏరువ కృష్ణమూర్తి తో పాటు సుమారు 50 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి భూమా అఖిలప్రియ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరిలో బలిజిపేటకు చెందిన లక్ష్మన్న, డ్రైవర్ గురప్ప, నరసయ్య, పగడాల రామయ్య, ఏరువ నాగేంద్ర, పగిడి రాంబాబు, పుల్లయ్య, నాగన్న తదితరులు ఉన్నారు. అలాగే బెస్త కాలనీకి చెందిన జనసేన యూత్ ఎవి.నరసింహ, ఎ.పవన్, వెంకట రమణ, శివ శంకర్, మధు, శ్రీను వీరితో పాటు 50 కుటుంబాలు టిడిపికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగం వెంకట రంగనాయకులు, మండల ప్రధాన కార్యదర్శి అల్లడి చంద్రశేఖర్, బండారు బాలరాజు, కొమ్ములపాటి రాజా రావు, చంద్ర, ఐటీడీపీ ఇంచార్జ్ మొల్క గుర్రప్ప మరియు టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సుజాతమ్మ



**డోన్, మార్చి 24 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణంలోని పాతపేటలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకుంటూ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి సమస్యలను తీరుస్తామని తెలుపుతూ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ.

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ వారోత్సవాలు



**డోన్, మార్చి 24 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు డోన్ టిబి యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని అవగాహన సదస్సును ఏర్పాటు చేయడమైనది. 24 మార్చ్ 1882 న క్షయ వ్యాధి కారక సూక్ష్మజీవి మైకో బ్యాక్టీరియం ట్యూబర్క్యూలిన్ నుండి క్షయ వ్యాధి సోకుతుందని ప్రపంచానికి తెలియజేసినటువంటి శాస్త్రవేత్త డాక్టర్ రాబర్ట్ కోచ్. డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధి కారక క్రిమిని ఈరోజు కనుగొనబడినందున ప్రతి సంవత్సరం మార్చి 24న క్షయ నివారణ దినోత్సవం గా జరుపుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ అంశాన్ని ప్రాచుర్యంలోనికి తేవడం జరిగిందని, క్షయ వ్యాధిపై అనేక విషయాలను ప్రపంచానికి పరిచయం చేసినటువంటి వ్యక్తిగా డాక్టర్ రాబర్ట్ కోచ్ సేవలు చిరస్మరణీయంగా మానవాళి హృదయాల్లో నిలిచిపోగలవని, క్షయ వ్యాధి వ్యాప్తి, వ్యాప్తికి గల కారణాలు, నిరోధక అంశాలు, క్షయ వ్యాధి చికిత్స కు దోహదపడే అంశాలను కనుగొనడం ద్వారా ప్రపంచంలో క్షయ వ్యాధి మరణాలను చాలావరకు అరికట్టడం జరిగిందని అందువలన డాక్టర్ రాబర్ట్ కోచ్ ని ఫాదర్ ఆఫ్ మోడ్రన్ మైక్రోబాయాలజీ శాస్త్రవేత్తగా గుర్తించడం జరిగిందని అంతేకాక కలరా, ఆంత్రాక్స్ పై పరిశోధనలు చేసి వాటి కారక క్రిములను కనుగొనడం ద్వారా ప్రపంచ అత్యున్నత పురస్కారం అయిన నోబెల్ బహుమతి ఇవ్వడం జరిగిందని సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ అరుణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శశి కుమార్, డాక్టర్ కళ్యాణ్ బాబు, హెడ్ నర్స్ మంజుల, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రామచంద్రారెడ్డి, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కరిముల్లా, ల్యాబ్ టెక్నీషియన్ లోకేశ్వరి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సదస్సు అనంతరం క్షయ వ్యాధి పై అవగాహన ర్యాలీ జరిగినది.

## జిల్లా జూనియర్స్ బాస్కెట్బాల్ క్రీడాకారుల ఎంపిక



**కర్నూలు, మార్చి 24 (పీపుల్ మోటివేషన్ స్పోర్ట్స్ న్యూస్):-**

ఈనెల 27 వ తారీకు బుధవారం సాయంత్రం 3 గంటలకు మన స్టేడియం బాస్కెట్బాల్ గ్రౌండ్ లో జిల్లా జూనియర్స్ బాల, బాలికల క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి భానుప్రసాద్ సంయుక్త కార్యదర్శి మురళీకృష్ణ తెలిపారు. వచ్చేటటువంటి క్రీడాకారులు 1-1-2006 పైన జన్మించి ఉండాలని అలాగే వచ్చేటటువంటి క్రీడాకారులు ఆధార్ కార్డులు మరియు మీసేవ కలిగినటువంటి బర్త్ సర్టిఫికెట్స్ తీసుకోని రావాలని జిల్లా 7989173121 సంప్రదిచాలని తెలిపారు.

## జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు రాష్ట్ర క్రీడాకారులు పయనం



**కర్నూలు, మార్చి 24 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరిగే జాతీయస్థాయి సీనియర్ పురుషుల రగ్బీ పోటీలకు రాష్ట్ర జట్టు క్రీడాకారులు పయనమైనట్లు రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి బి. రామాంజనేయులు తెలిపారు. గత మూడు రోజులుగా అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం లో కోచ్ వెంకట్ సహకారంతో కోచింగ్ క్యాంప్ నిర్వహించినట్లు, అలాగే రగ్బీ సీనియర్ 15, ఫార్మాట్ లో పోటీపడతారని ఆయన తెలిపారు.

## వివాహ బంధంతోనే జీవితం ముడివడి ఉంది : బలిజ సంఘం నేత శెట్టి విజయకుమార్

- జీవిఆర్ రమణ వివాహ పరిచయ వేదిక వ్యవస్థాపకుడికి విశేష స్పందన
- ఎన్నో జంటలు ఒక్కటైన వేళ



**ఆళ్లగడ్డ, మార్చి 24 (పీపుల్స్ మోటివేషన్):-**

వివాహ బంధంతోనే జీవితం ముడివడి ఉందని బలిజ సంఘం నేత, అహోబిళం శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, బలిజ కులస్తుల వివాహ వేదిక వ్యవస్థాపకుడు జివిఆర్ రమణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం బలిజ సంఘీయుల ఉచిత వివాహ పరిచయ వేదిక ఆళ్లగడ్డలోని కోదండ రామాలయంలో మధ్యాహ్నం విందు ఏర్పాటు చేసి జివి రామకృష్ణ రాయల్, ఆవుల పుల్లయ్య, రంగస్వామి, ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారి చేపట్టిన ఈ వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన లభించింది. బలిజ యువతీ యువకులు ఏకమై వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. పలు జంటలు ఒక్కటై వివాహాలు చేసుకునేందుకు నిర్ణయం తీసుకున్నాయి. ఈ సందర్భంగా అహోబిళం శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ ప్రస్తుత పరిస్థితుల్లో మ్యాట్రీమనీలు, ఆన్లైన్ పెళ్లి సంబంధాల పేరిట వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తున్నాయన్నారు. దీంతో ఆర్థికంగా యువతీ యువకులు నష్టపోతున్నారన్నారు. మన కులంలో చాలామంది చదువుకుని నేడు వివాహ వయస్సు వచ్చే సరికి మంచి సంబంధాలను ఎంపిక చేసుకోలేక పోతున్నారన్నారు. అభిప్రాయలు, మనసులు కలవక ఆదిలోనే విడిపోతున్నారన్నారు. ఇవన్నీ తెలుసుకుని మన సంఘం తరపున జి.వి.ఆర్ ఉచిత వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేసి ఇరువురి అభిప్రాయాలను తెలుసుకుని ఒక్కటి చేసేందుకు పూనుకున్నామన్నారు. బలిజ వివాహ పరిచ వేదికకు మంచి స్పందన లభించిందని, చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ముమ్మందు కూడా వివాహ పరిచక వేదికలను ఏర్పాటు చేసి బలిజ యువతీ యువకులను ఒక్కటి చేస్తామని చెప్పారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయల్ కాప్స్ గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవరాయుడు, కొండపేట వీరయ్య, కెవిఎస్ఎస్ జిల్లా అధ్యక్షు కోనేటి వెంకటేశ్వర్లు, మంగమ్మగారి ప్రసాద్,ప్రవీణ్ కుమార్,బండి రామ చంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## తమపై కేసులు పెట్టించిన వారిని కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చుకుంటారు?

- చిన్నారెడ్డిని ప్రశ్నించిన గ్రామస్తులు
- రంగాపూరంలో పార్టీ చేరికాలపై రగడ
- వెనుదిరిగిన పోయిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



**పెబ్బేరు, మార్చి24 (పీపుల్ మోటివేషన్):-**

ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు రాబోయే పార్లమెంటు ఎన్నికలకు అందరి సహకారం అవసరమని కాంగ్రెస్ అధిష్టానం ఆదేశించడంతో సందట్లో సడేమియాలకు ఇదే అదను అయ్యింది. పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఎంపీటీసీ సభ్యురాలు రామచంద్రమ్మ గోవిందుతో పాటు 50మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆదివారం ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి సమాచారం ఇచ్చారు.ఇందులో భాగంగానే గ్రామానికి చెందిన కొండారెడ్డి నేతృత్వంలో గత శాసన సభ ఎన్నికలకు వ్యతిరేకంగా పనిచేసిన వర్గం వారు ఒక్కటై చిన్నారెడ్డిని గ్రామానికి పిలిపించి చేరికల కార్యక్రమాన్ని ప్రారంభించారు.విషయం తెలుసుకున్న అసలు కాంగ్రెస్ నాయకులు కొండారెడ్డి ఇంటికి వెళ్లి పార్టీ ద్రోహులను కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చుకుంటారని చిన్నారెడ్డిని ప్రశ్నించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమపై అక్రమ కేసులు పెట్టించి చిత్రహింసలకు గురి చేసిన వారిని చేర్చుకునే ప్రసక్తే లేదని వాగ్వాదానికి దిగారు.దీంతో చిన్నారెడ్డితో పాటు డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మరియు వెంట వచ్చిన కాంగ్రెస్ నాయకులు చేసేది ఏమీ లేక వెనుదిరిగి వెళ్ళిపోయారు.

## శ్రీ రంగనాథుని రథోత్సవంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి, మేఘా రెడ్డి



**శ్రీరంగాపూర్ /వనపర్తి, మార్చి 24 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయం నందు... శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి రథోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మరియు శ్రీ రంగనాయక ఆలయ సంస్థానాదీశులు రాజా కృష్ణదేవరావు, వనపర్తి శాసనసభ్యుల తూడి మేఘా రెడ్డి జిల్లెల్ల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ రంగనాయక స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి తధానంతరం సంస్థానాదీషులు రాజా కృష్ణదేవరావ్ ముఖ్య అతిథులు రథోత్సవ గొలుసు పట్టి లాగి ఈ యొక్క రథోత్సవమును ప్రారంభించారు. ఈ యొక్క రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రథోత్సవంను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు శ్రీరంగాపూర్ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి, మండల నాయకులు బీరం రాజశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నా గౌడ్, శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, జె.ఆశన్న, శ్రీనివాసులు రామరాజు రామచందర్ విష్ణు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.